
# కారేపల్లి శివాలయ అభివృద్ధికి బెల్ డీజీఎం శ్రీకారం



2 లో..

కారేపల్లి,ఆగస్టు 39(విజన్ ఆంధ్ర) కారేపల్లి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల పురాతన శివాలయం అభివృద్ధికి ప్రముఖ బెల్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్(డీజీఎం)గుగులోత్ రవి శ్రీకారం చుట్టారు.గర్భగుడికి ఆనుకుని ఉన్న మండపం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఆలయ నిర్వహణ కమిటీ రవి దృష్టికి తీసుకెళ్లారు.దీంతో ఆదివారం ఆలయాన్ని సందర్శించిన రవి 12 పిల్లర్లను నిర్మించి మండప నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్



ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి ఖమ్మం జిల్లా

సోమవారం 31 ఆగష్టు 2026 పేజీలు : 10

# భట్టి విక్రమార్క చొరవకు రేవంత్ రెడ్డి సర్కార్ అండ

- సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశయాలతో పల్లెలకు ప్రగతి బాట
- గ్రామాల ముఖచిత్రం మార్చేలా పనులకు శ్రీకారం
- రోడ్లు నర్సింగ్ కళాశాల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు
- లచ్చగూడెంకు రూ 37.75 కోట్ల కేటాయింపు
- నర్సింగ్ కళాశాలతో విద్యా రంగానికి కొత్త వెలుగు



2 లో..

చింతకాని ఆగస్టు 30 విజన్ ఆంధ్ర.
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తూ పలు కీలక పనులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు చింతకాని మండలంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు లచ్చగూడెం కోదుమూరు వందనం చింతకాని గ్రామాల ప్రజలు నాయకులు మహిళలు చిన్నారులు డప్పు చప్పుళ్లతో మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు ఆయా గ్రామాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భట్టి విక్రమార్కకు ఆత్మీయ స్వాగతం పలికారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని ఈ సందర్భంగా తెలిపారు రాహుల్ గాంధీ సోనియా గాంధీ ఆశయాలకు అనుగుణంగా పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ

## టేకులపల్లిలో అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

- కాకినాడకు తరలిస్తుండగా పోలీసుల వాహన తనిఖీల్లో పట్టుబడిన బియ్యం
- వాహనం సీజ్ ఐదుగురిపై కేసు నమోదు





2 లో..

టేకులపల్లి, ఆగస్టు 30(విజన్ ఆంధ్ర) :టేకులపల్లి మండలంలో అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. సుమారు 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనంలో కాకినాడకు తరలిస్తుండగా పోలీసులు వాహన తనిఖీల్లో పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ యు. వెంకన్నబాబు సూచనలతో, సీఐ బి. సత్యనారాయణ పర్యవేక్షణలో టేకులపల్లి పోలీసులు ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో భారత్ పెట్రోల్

## చింతకాని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్ఓ





2 లో..

# కేజీఎం ఏరియాలో కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

- సీసీ కెమెరాల నిఘాతో భద్రతకు మరింత పటిష్టత
- కీలక ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ
- అనుమానాస్పద ఘటనలను వెంటనే గుర్తించి తక్షణ చర్యలు చేపట్టే అవకాశం

కొత్తగూడెం బ్యూరో ఆగస్టు 30(విజన్ ఆంధ్ర) సింగరేణి కేజీఎం ఏరియాలో భద్రతా వ్యవస్థను మరింత ఆధునీకరించి పటిష్టం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. కేజీఎం ఏరియా ఎస్‌డపీసీ విభాగం ఆధ్వర్యంలో అత్యాధునిక సీసీ కెమెరాల పర్యవేక్షణకు అనుసంధానంగా కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఏరియాలోని ముఖ్యమైన, అత్యంత కీలకమైన ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు, కదలికలు, సంఘటనలను వెంటనే గుర్తించి సంబంధిత భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేసి తక్షణ చర్యలు చేపట్టేందుకు ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు.ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీ విభాగం శేషశ్రీ హాజరై కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థను పరిశీలించారు. ఏరియాలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా అందుతున్న దృశ్యాలను ఒకే చోట నుంచి నిరంతరం



4 లో..

# భట్టి విక్రమార్క చొరవకు రేవంత్ రెడ్డి సర్కార్ అండ



(మొదటి పేజీ తరువాయి..)

ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు చింతకాని మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రూ 44 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు అనంతరం నాగిలిగొండ గ్రామంలో రూ 6.10 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఇందులో రూ 5.25 కోట్లతో నాగిలిగొండ నుంచి తూటికుంట్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణం రూ 85 లక్షలతో నాగిలిగొండ ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు ఈ పనులతో గ్రామ ప్రజలకు రాకపోకలతో పాటు అంతర్గత రహదారి సౌకర్యాలు మెరుగుపడనున్నాయి లచ్చగూడెం గ్రామంలో రూ 37.75 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు కూడా భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు రూ 29 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణం రూ 7 కోట్లతో చింతకాని వందనం ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి లచ్చగూడెం నేరడ పీఆర్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణం రూ 1.75 కోట్లతో లచ్చగూడెం నుంచి అనంతారం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు నర్సింగ్ కళాశాల ఏర్పాటుతో విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు మెరుగుపడటంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య రంగంలో కూడా ప్రయోజనం కలగనుంది కోదుమూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు అనంతరం ఉసికెల సైదులు అరుణ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు పూర్తికావడంతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉద్దేశం కార్యరూపం దాల్చుతోందని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు గత పాలనతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతులపై ప్రస్తుత ప్రభుత్వం మరింత దృష్టి సారించిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు గతంలో పరిష్కారానికి నోచుకోని రహదారులు ఇతర మౌలిక వసతుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు భట్టి విక్రమార్క చొరవతో మధిర నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు సమకూరుతున్నాయని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి అనంతరం చింతకానిలో మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు కిలారు జగన్మోహన్‌రావు నివాసానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అల్పాహారం చేశారు ఈ సందర్భంగా కిలారు జగన్మోహన్‌రావు కుటుంబ సభ్యులు భట్టి విక్రమార్కకు ఆత్మీయంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం సుడా చైర్మన్ పువ్వల్ల దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా ఎస్పీ సునీల్ దత్ కిలారు మనోహర్ బాబు కన్నెబోయిన గోపి అంబటి వెంకటేశ్వర్లు కూరపాటి కిషోర్ మడుపల్లి భాస్కర్ యండపల్లి శ్రీనివాసరావు బందెల నాగార్జున ఓర్స్ వీరభద్రం వంగూరు రమేష్ తూము బిక్షం కొమ్మిని రామారావు వెంకటేశ్వర్లు పెద్ద గౌండ్ల ఎస్ కే మజీద్ ఎస్కే కాసిం కొప్పుల గోవిందరావు వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు...



# సత్యానందం కుటుంబానికి చేయూత రూ.10 వేల ఆర్థిక సాయం

## - పిల్లల చదువులకు అండగా ఉంటామన్న భాగం సేవా ఫౌండేషన్

**బోనకల్ ఆగస్టు 30: విజన్ ఆంధ్ర.** రోడ్డు ప్రమాదంలో విలేకరి మందా సత్యానందం మృతి చెందడంతో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న ఆయన కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ అండగా నిలిచింది. మండలంలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన సత్యానందం ఆగస్టు 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ భాగం రాకేష్ తన భాగం సేవా ఫౌండేషన్ ద్వారా కుటుంబానికి సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఆదివారం ఫౌండేషన్ తరఫున ఆయన తండ్రి భాగం రాధాకృష్ణ సత్యానందం కుటుంబాన్ని పరామర్శించి సత్యానందం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమన్నారు. సత్యానందం కుటుంబానికి తమ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా సత్యానందం పిల్లల చదువులకు అవసరమైన పుస్తకాలు విద్యా ఖర్చులను ఫౌండేషన్ తరఫున భరించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా తమను సంప్రదిస్తే సాధ్యమైనంత సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో సత్యానందం కుటుంబానికి అండగా నిలిచిన భాగం సేవా ఫౌండేషన్ సేవా దృక్పథాన్ని పలువురుఅభినందించారు ఈ కార్యక్రమంలో బోనకల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డేగల వేలాద్రి గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ రాథోడ్ బడే రామిశెట్టి రవి గ్రామ సర్పంచ్ మందా కరుణ తదితరులు పాల్గొన్నారు.




# టేకులపల్లిలో అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

(మొదటి పేజీ తరువాయి..)

బంక్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. వాహన యజమాని మోగిల్ల శివప్రసాద్‌ను విచారించగా, పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా నిల్వ చేసిన అనంతరం ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. పాల్వంచకు చెందిన పిట్టల సంపత్‌కుమార్, బోయిన నాగేంద్రబాబు, కొప్పురాయికి చెందిన గొగ్గల కల్యాణ్‌కుమార్ తదితరులు టేకులపల్లి మండల పరిసర గ్రామాల నుంచి సుమారు 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సేకరించి వాహనంలో లోడ్ చేసి తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కాకినాడకు తీసుకెళ్తే అధిక కిరాయి ఇస్తానని చెప్పడంతో బియ్యాన్ని తరలిస్తున్నట్లు వాహన యజమాని పోలీసులకు తెలిపినట్లు ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు. పట్టుబడిన పీడీఎస్ బియ్యం విలువ సుమారు రూ.1,01,250 ఉంటుందని పోలీసులు తెలిపారు. బియ్యంతో పాటు వాహనాన్ని సీజ్ చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారంలో మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు టేకులపల్లి ఎస్ఐ కె. తిరుపతి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు, నిల్వ, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# కారేపల్లి శివాలయ అభివృద్ధికి బెల్ డీజీఎం శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి..)

అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు,ఆలయ చైర్మన్ ఎర్ర నరసింహారావు, కమిటీ సభ్యుడు సూర్యదేవర వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు,ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చింతకాని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌ఓ

(మొదటి పేజీ తరువాయి..)

**చింతకాని ఆగస్టు 30 విజన్ ఆంధ్ర.** చింతకాని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను రికార్డులను మందుల లభ్యతను నిశితంగా తనిఖీ చేశారు అనంతరం వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను వ్యక్తిగతంగా కలిసి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు ఆసుపత్రిలో అందుతున్న వైద్యం సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు మందుల పంపిణీపై రోగులను అడిగి తెలుసుకున్నారు రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారిని పరామర్శించారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు....

# ఖమ్మం జిల్లా చదరంగం పోటీల్లో చింతకాని విద్యార్థి వికాస్ ప్రతిభ



**చింతకాని ఆగస్టు 30 విజన్ ఆంధ్ర.** చదరంగం బరిలో చింతకాని విద్యార్థి ఎం వికాస్ తన సత్తా చాటాడు. ఖమ్మం జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో ప్రత్యర్థులకు దీటుగా నిలిచి ప్రతిభ కనబరిచి మెడల్‌తో పాటు సర్టిఫికెట్ సాధించాడు. మేకనబోయిన రాంబాబు దంపతుల కుమారుడైన వికాస్ ఖమ్మంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 19 బాలుర బాలికల చాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాడు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది విద్యార్థులు పోటీపడిన ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో వికాస్ తన వ్యూహంతో ప్రత్యర్థులను ఎదుర్కొని మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. చిన్న వయసులోనే చదరంగంపై మక్కువ పెంచుకుని సాధన చేస్తున్న వికాస్ జిల్లా స్థాయి వేదికపై మెడల్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ చదరంగంలో మరింత పట్టుదలతో సాధన చేస్తే రాష్ట్ర జాతీయ స్థాయిలోనూ రాణించే సత్తా వికాస్‌కు ఉందని నిర్వాహకులు అభినందించారు. వికాస్ తండ్రి రాంబాబు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే తమ కుమారుడికి చదరంగం అంటే ఎంతో ఇష్టమని ఆటపై ఉన్న ఆసక్తితో నిరంతరం సాధన చేస్తున్నాడని తెలిపారు.

# భగ్గుమన్న జింకలగూడెం

- స్కార్పియోతో ఢీకొట్టిన ఘటనలో మౌలానా మృతి
- నిందితుడి ఇంటికి నిప్పు పెట్టిన అగ్రహితులు
- రంగంలోకి పోలీసు, సీఆర్ పీఎఫ్ బలగాలు



**బూర్గంపాడు ఆగస్టు (30 విజన్ ఆంధ్ర) :** సూరంపారు అక్షము గోవుల తరలింపు వివాదంలో భాగంగా గత కొద్ది రోజులు క్రితం డం జింకలగూడం ప్రాంతానికి చెందిన షేట్ ఇస్మాయిల్ తన స్కార్పియో కారుతో మౌలానాను ఢీకొట్టి హత్య వేసేందుకు ప్రయత్నించాడు ఈ ప్రమాదంలో మౌలానాకు తీవ్ర గామాల చికిత్స నిమిత్తం ప్రైవేట్ హాస్పటల్ తరలించడం జరిగింది. మౌలానా సోదరుడు షేక్ నాగుల్ మీరా ఇచ్చిన పిర్యాదు మీరేటు మార్గంపాడు పోలీసులు చేస్తు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే చికిత్స పొందుతున్న మౌలానా శనివారం మృతి చెందడంతో ఉండలగూడెం గ్రామంలో తీవ్ర ఉద్రిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. మౌలానా సృతితో కుటుంబ సభ్యులు, బందువులు తీవ్ర ఆగ్రహానికి గురి నిందితుడి సేక ఇస్మాయిల్ ఇంటి నిప్పంటించి నృంటించి ఆందోళనకు దిగారు



మౌలానా మృతదేహాన్ని మృతదేహాన్ని నిందను నిందితుడు ఇస్మాయిల్ ఇంటి ఎదుటకు తీసుకువచ్చి కుటుంబ సభ్యులు, బంధువులు ధర్నాకు దిగారు. నిందితుడిపై కఠిన దర్శలు తీసుకోవాలని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు సమాచారం అందుకున జార్జంపాడు ఎస్ఆర్ మేర ప్రసాద్ వెంటనే పోలీసు సిబ్బందితో కలకలగూడెం గ్రామానికి చేరుకు న్నారు. పరిస్థితి మరింత ఉదిక్షంగా మారకుండా అందోళనకారులతో మాట్లాడి శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బలగాలను మోహరించి గ్రామంలో పరిస్థితి పద్యవేక్షించారు. పరిస్థితి అటీలుగా మారడంతో, సీఆర్ పీఎ సీఐర్ పీఎఫ్ బలు కూడా ఇంకలగూడెం గ్రామానికి తీరుతున్నాయి. పోటునులు, సీరెడిఫ్ సిబ్బంది కలిసి గ్రాములో భద్రతా చర్యలు చేపట్టి పరిస్థితి అదుపు తప్పకుండా, ఇటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరిస్థితి పద్యవేక్షించారు.

# జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం

- ఇండ్ల స్థలాలు, సంక్షేమం కోసం పోరాటం
- అక్టోబర్ లో పోరాట కార్యాచరణ
- సెప్టెంబర్ లో సభలు, సమావేశాలు
- ఐజెయు సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్

**ఖమ్మం అర్బన్ ఆగష్టు 30 ( జన్ ఆంధ్ర)** జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జర్నలిస్టులను సమీకరించి పోరుబాట పడతామని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ హెచ్చరించారు. జర్నలిస్టులు ఎప్పుడు అడిగిన ప్రభుత్వం కాదనడం లేదని కానీ పని కూడా పూర్తి చేయడం లేదని ఖమ్మంలో ప్రభుత్వం కేటాయించిన స్థలం ఉండి అర్హులైన జర్నలిస్టుల జాబితా అధికారుల వద్ద ఉన్నా కూడా –నిర్ణయం తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) నగర కమిటీ సమావేశం ఆదివారం – స్థానిక మాంగళ్య ఫంక్షన్ హాల్లో జరిగింది. నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేణుగోపాల్ – మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట చరిత్ర ఐజెయు సొంత మని పూర్వపు ఆంధ్రప్రదేశ్లో లో కానీ ఇప్పటి తెలంగాణలో కానీ జర్నలిస్టులకు – అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకం ఐజెయు పోరాట ఫలితంగానే వచ్చిందన్నారు. హెల్త్ కార్డుల విషయంలో ఎన్నికల సందర్భంగా హామీ –ఇచ్చారని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డుల ద్వారా జర్నలిస్టులకు వైద్యం అందే ఏర్పాటు చేస్తామన్న హామీని ప్రస్తుత ప్రభుత్వం – నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది జర్నలిస్టులు అనారోగ్య కారణాలతో చనిపోయారని ఇప్పటికైనా – అనారోగ్యం బారీన పడిన జర్నలిస్టులను ఆదుకునేందుకు హెల్త్ కార్డులను తక్షణం జర్నలిస్టులకు అందించాలన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పింఛన్ స్కీంను అమలు చేస్తున్నారని రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఐజెయు డిమాండ్ చేస్తుందన్నారు. ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య రెండు దశాబ్దాలుగా పెండింగ్లో లో ఉందని ఐజెయు పోరాట –ఫలితంగా 23 ఎకరాల స్థలాన్ని సొసైటీకి ఇస్తూ గత క్యాబినెట్ తీర్మానం చేసిందని దానిని జర్నలిస్టులకు అందించేందుకు సత్వరం చర్యలు చేపట్టాలన్నారు. ఐజెయు మంత్రుల హామీ మేరకు కొంత సమయం ఇచ్చామని మరింత తాత్సరం చేస్తే పోరాట బాట పడతామన్నారు. సెప్టెంబర్ మాసంలో అన్ని నియోజక వర్గాల సమావేశాలను పూర్తి చేసుకుని అక్టోబర్ లో ప్రభుత్వ తీరును బట్టి పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని వేణుగోపాల్ తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాల సాధన పూర్తి భద్రత లక్ష్యంగా ఐజెయు పని చేస్తుందన్నారు. ఈ – సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి – మహేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, నగర కోశాధికారి ఏలూరి వేణుగోపాల్, నాయకులు మాధవరావు, వివిధ పత్రికల బ్యూరోలు ఎస్ కె మోహీనుద్దీన్ సత్యనారాయణ, నగర కమిటీ – సభ్యులు, వివిధ చానెళ్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




# శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలు



**పాల్వంచ ప్రతినిధి ఆగస్టు 30(విజన్ ఆంధ్ర)** పట్టణం పరిధిలోని గాంధీనగర్ 44వ డివిజన్లో 1951 వ సంవత్సరంలో పెద్ద పాల చెట్టు కింద వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం నెల రోజులు పాటు జరిగే పూజా కార్యక్రమంలో భాగంగా శ్రావణమాసం మూడవ ఆదివారం సందర్భంగా పూజలను అత్యంత ఘనంగా నిర్వహించారు భక్తులు అమ్మవారికి పానకాలు కోడిపుంజులు మేకపోతులతో మొక్కులు చెల్లించుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో పూజారి గడ్డం భాస్కర్ దాసు ఆలయ ధర్మకర్త చింతలచెరువు రామ్మూర్తి దంపతులు సిహెచ్ శకుంతల గారి దంపతులు దాట్ల ముత్తమ్మ గారి దంపతులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షాలకి పాత్రులైనారు అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించినారు.

# సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగరేణి మండలానికి అందించాలి

## - అవసరమైతే పెద్ద ఉద్యమం చేపడతాం



**కారేపల్లి,ఆగస్టు 30(విజన్ ఆంధ్ర)** సింగరేణి మండలం బిక్యతండా గ్రామంలో ఆదివారం నిర్వహించిన తీజ్ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోద్‌రావు పాల్గొన్నారు.గ్రామస్తులు,గిరిజన సంప్రదాయాల మధ్య జరిగిన తీజ్ వేడుకల్లో పాల్గొని, అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తాండ్ర వినోద్‌రావు,అజ్మీర బిచ్చ నాయక్‌లు మాట్లాడుతూ సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీతారామ ప్రాజెక్టు నీళ్లు మండలంలోని రైతులకు అందితే వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.సింగరేణి మండలానికి ప్రాజెక్టు నీళ్లు అందించే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు.అవసరమైతే భవిష్యత్తులో రైతులు,ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు మాన్‌సింగ్,అప్పాయిగూడెం మాజీ సర్పంచ్ అజ్మీర అరుణ,నాయకులు ఇస్లావత్ సురేష్, గుగులోత్ మోహన్‌తో పాటు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




**కారేపల్లి,ఆగస్టు 30(విజన్ ఆంధ్ర)** సింగరేణి మండలం మాదారం గ్రామంలో మిషన్ వాక్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది.అంధత్వ రహిత సమాజమే లక్ష్యంగా ప్రముఖ వ్యాయామ వైద్యుడు బాదావత్ రవి నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు కొనసాగింది.శిబిరంలో కంటి వైద్య నిపుణులు బాదావత్ రఘునందన్ అత్యాధునిక కంప్యూటర్ యంత్రాల ద్వారా రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు.కంటి పొరలు,కంటిపై దుర్మాంసం వంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి,వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# కేజీఎం ఏరియాలో కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

పర్యవేక్షించే విధానాన్ని అధికారులు వివరించారు.

**ఒకే కేంద్రం నుంచి నిరంతర నిఘా**

కేజీఎం ఏరియాలోని ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం ద్వారా భద్రతా సిబ్బందికి మరింత సమర్ధవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుంది. గతంలో ఒక ప్రాంతంలో ఏదైనా సంఘటన చోటుచేసుకున్నప్పుడు సమాచారం అందిన తర్వాత అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించాల్సి ఉండేది. ప్రస్తుతం కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా కీలక ప్రాంతాలపై నిరంతరం నిఘా కొనసాగించడంతో సంఘటనలను ప్రాథమిక దశలోనే గుర్తించే అవకాశం ఏర్పడింది. సీసీ కెమెరాల పరిధిలో ఏదైనా అనుమానాస్పద కదలికలు, అనధికార ప్రవేశాలు లేదా భద్రతకు సంబంధించిన సమస్యలు గుర్తించిన వెంటనే సంబంధిత సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించి చర్యలు తీసుకునే విధంగా ఈ వ్యవస్థను రూపొందించారు. దీంతో సంఘటనలపై స్పందించే సమయం గణనీయంగా తగ్గడంతో పాటు, భద్రతా సిబ్బంది సమన్వయంతో పనిచేసే అవకాశం ఏర్పడుతుంది.

**సింగరేణి ఆస్తుల రక్షణకు సాంకేతిక నిఘా**

సింగరేణి సంస్థకు చెందిన విలువైన ఆస్తులు, కీలకమైన మౌలిక సదుపాయాలు, కార్యాలయాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల భద్రతలో సీసీ కెమెరాల నిఘా కీలక పాత్ర పోషించనుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని భద్రతా వ్యవస్థలో భాగం చేయడం ద్వారా భద్రతా చర్యలను మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ కేవలం సంఘటనలు జరిగినప్పుడు స్పందించడానికి మాత్రమే కాకుండా, ముందస్తు నిఘా, అనుమానాస్పద కదలికల గుర్తింపు, భద్రతా సిబ్బంది సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన వంటి అంశాల్లో కూడా ఉపయోగపడనుంది. ఏరియాలోని వివిధ ప్రాంతాల పరిస్థితిని ఒకే కేంద్రం నుంచి పరిశీలించే అవకాశం ఉండటంతో భద్రతా నిర్వహణ మరింత సమర్ధవంతంగా మారనుంది.

**అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన**

ఏదైనా అనుకోని సంఘటన, అనుమానాస్పద పరిణామం లేదా అత్యవసర పరిస్థితి ఏర్పడిన సమయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వెంటనే పరిస్థితిని అంచనా వేసి సంబంధిత భద్రతా బృందాలను అప్రమత్తం చేయవచ్చు. దీంతో సంఘటన జరిగిన ప్రాంతానికి అవసరమైన సిబ్బందిని వేగంగా తరలించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. అలాగే సీసీ కెమెరాల ద్వారా నమోదయ్యే దృశ్యాలు అవసరమైన సందర్భాల్లో సంఘటనలపై దర్యాప్తు, విచారణకు కూడా ఉపయోగపడే అవకాశం ఉంది. దీంతో భద్రతా వ్యవస్థలో పారదర్శకతతో పాటు బాధ్యతాయుతమైన పర్యవేక్షణకు కూడా ఇది దోహదం చేయనుంది.

**సాంకేతికతతో భద్రత మరింత బలోపేతం**

ప్రస్తుత కాలంలో భద్రతా నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారుతున్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో కూడా ఆధునిక భద్రతా విధానాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలో కేజీఎం ఏరియాలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం భద్రతా పరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కెమెరాల ద్వారా వచ్చే సమాచారాన్ని నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన సమయంలో సంబంధిత అధికారులకు సమాచారం చేరవేయడం ద్వారా భద్రతా చర్యల్లో వేగం పెరుగుతుంది. భద్రతా సిబ్బంది, ఇంటెలిజెన్స్ విభాగం, ఎస్‌డపిసి విభాగం తదితర విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరిచేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుందని అధికారులు తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్ అందుబాటులోకి రావడంతో కేజీఎం ఏరియాలో భద్రతా నిఘా వ్యవస్థకు సాంకేతికతను జోడించినట్లయింది. భవిష్యత్తులో అవసరాలకు అనుగుణంగా మరిన్ని ప్రాంతాలను సీసీ కెమెరాల పరిధిలోకి తీసుకురావడంతో పాటు, భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసే చర్యలకు ఇది పునాది కానుంది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సీనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ టి. కామరాజు, యాక్టింగ్ జమీందార్ శ్రీనివాస్, స్పెషల్ టీమ్ ఇన్‌చార్జి జమీందార్ విక్టర్, స్పెషల్ టీమ్ కప్పల శ్రీనివాస్, ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన జనార్ధన్ రావు, మల్లికార్జున్ రావు, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# 11.365 కిలోల గంజాయి పట్టివేత

- జీడిమెట్లలో ఇద్దరు నిందితుల అరెస్ట్
- విశాఖ నుంచి నగరానికి తరలించి విక్రయించేందుకు యత్నం
- పరారీలో మరో నిందితుడు



**జీడిమెట్ల, ఆగస్టు 30 (విజన్ ఆంధ్ర):** అక్రమంగా గంజాయిని తరలించి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరిని జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి 11.365 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన కుత్బుల్లాపూర్‌లోని హెచ్‌ఎంటీ జంగిల్ ప్రాంతంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పాత ప్రభుత్వ కళాశాల సమీపంలో గంజాయి విక్రయానికి సిద్ధంగా ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు జీడిమెట్ల పోలీసులు దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా మారేడుబూడి రాజు (33), సిరపు హేమ (41)ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద తనిఖీలు నిర్వహించగా ఐదు బండిళ్లలో ప్యాక్ చేసిన 11.365 కిలోల గంజాయి లభించింది. గంజాయి తరలింపునకు ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లు, బ్యాగులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**విశాఖ నుంచి హైదరాబాద్‌కు..**

విచారణలో ఏ1 నిందితుడు రాజు విశాఖపట్నం జిల్లా మాడుగుల సమీపంలోని ఏ3 నిందితుడు బుంపర రమణ వద్ద గంజాయిని తీసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపారు. అనంతరం గంజాయిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఏ2 నిందితురాలు హేమకు విక్రయించేందుకు అప్పగించేందుకు ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 814/2026గా ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 20(బి)(ii)(బి) కింద కేసు నమోదు చేశారు. అరెస్టు చేసిన ఇద్దరు నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న ఏ3 నిందితుడు బుంపర రమణను పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జీడిమెట్ల పోలీసులు వెల్లడించారు.

## ఆళ్లపల్లి పీఎస్‌లో డీఎస్పీ వార్షిక తనిఖీ






**ఆళ్లపల్లి, 30(విజన్ ఆంధ్ర)** ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను ఇల్లందు డీఎస్పీ యూ. వెంకన్న బాబు గారు శనివారం వార్షిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్ నిర్వహణ తీరు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి సత్వర న్యాయం అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్కిల్ సీఐ బి. సత్యనారాయణ గారు, ఆళ్లపల్లి ఎస్హెచ్ఓ ఎం. సోమేశ్వర్ గారు పాల్గొన్నారు.

## పేరువంచ గ్రామం లో ముత్యాలమ్మ గుడి దారికి కరెంట్ వెలుగులు



**కల్లూరు,ఆగస్టు 30(విజన్ ఆంధ్ర)**పేరువంచ గ్రామ పంచాయితీ లో ముత్యాలమ్మ గుడికి వెళ్లే దారి ముళ్ల కంపలతో చెట్ల పొదలతో గుడికి కానీ అటువైపు వ్యవసాయం పొలాలకు వెళ్ళడానికి ఇబ్బందిగా ఉండే దారిలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారం తో గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ అమ్మవారి గుడికి వెళ్లే దారిలో కొత్త కరెంటు పోల్ లు వేసి,లైట్ లను ఏర్పాటు చెయ్యటం జరిగింది. కొన్ని వందల సంవత్సరాలుగా పేరువంచ రైతులు, భక్తులు గుడికి వెళ్ళాలి అన్న పొలాలకి వెళ్ళాలి అనుకున్న ఎన్నో ఇబ్బందులు పడేవారు. ఈ ఇబ్బందులు అన్ని గమనించిన సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి ఆదివారం నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసి స్టాబాలు వేసి లైట్ లు అమర్చడం జరిగింది. ఈ పని కి సహకరించిన కరెంట్ ఏ.ఈ, లైన్ మెన్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు సర్పంచ్ ని ఆ రోడ్డును సీసీ రోడ్డు కూడా ఏర్పాటు చేస్తే వర్షాకాలం బురద ఇబ్బంది ఉండదు అని ఎమ్మెల్యే తో మాట్లాడి సీసీ రోడ్డు మంజూరు చేయించి రోడ్డు పొసే బాధ్యత తీసుకోవాలని కోరినారు, అలాగే ఈ పని పూర్తి చేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి కె రాజు,పరిమి భరత్, వార్డ్ మెంబెర్ కొండపల్లి మురళి, కోట ఉపేంద్ర,వార్డ్ మెంబెర్ కొనకల్లా తిరుపతి రావు,బడుగు వెంకటేశ్వరావు,గోపాలరావు, మంచాల మాధవరావు,పగడాల నరేష్,కొండపల్లి వంశీ, షేక్ సైదులు,బట్టు రామకృష్ణ,మెంతుల నాగయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన చేపట్టాలి..

**- జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలి**
**- ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించాలి**
**- బీఎంపీ జాతీయ అధ్యక్షుడు దాస్‌రాం నాయక్**
**- సాగు చేస్తున్న లావణి, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి**
**- పాత్లావత్ గట్ట్యా నాయక్**



**పరిగి, ఆగస్టు 30(విజన్ ఆంధ్ర):** బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేసేందుకు కులగణన చేపట్టాలని బహుజన్ ముక్తి పార్టీ (బీఎంపీ) జాతీయ అధ్యక్షుడు మన్యావర్ దాస్‌రాం నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం పరిగిలోని కేవన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఎంపీ తెలంగాణ రాష్ట్ర మహాసభలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈవీఎంల అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని ఆయన విమర్శించారు. బీసీ కులగణన చేపట్టకుండా కేంద్ర ప్రభుత్వం బీసీలను మరోసారి మోసం చేస్తోందని ఆరోపించారు. బీసీ కులగణన చేపడతారా.. లేక పదవులు ఖాళీ చేస్తారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, పరిగి నియోజకవర్గం పోటీ చేసిన పాత్లావత్ గట్ట్యా నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు సాగు చేస్తున్న లావణి, పోడు భూములకు హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కి చట్టబద్ధత కల్పించాలని, రైతులే ధర నిర్ణయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ముఖ్య అతిథిగా హాజరైన బీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ విద్య త్రిరత్న మాట్లాడుతూ బీఎంపీ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేపట్టి, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎంపీ జాతీయ ఉపాధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఫైమోద్దీన్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రొ. ధర్మయ్య, బీసీ జేఏసీ చైర్మన్ కోళ్ల జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు హరి నాయక్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, కొర్ర పాండు నాయక్, రవీందర్ నాయక్, బీసీ మోర్చా నాయకులు చేర్క సత్తయ్య, లక్ష్మణ్ స్వామి, బీఎంఎం జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్, అరుణ్ నాయక్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.




# హరీశ్‌రావును కలిసిన గిరిజన సంఘ నాయకుడు జరుప్లా శ్రీనునాయక్

**- గ్రామస్థాయిలో బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేస్తాం**



**పరిగి, ఆగస్టు 30(విజన్ ఆంధ్ర ):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును బీఆర్‌ఎస్ పార్టీ గిరిజన సంఘ నాయకుడు జరుప్లా శ్రీనునాయక్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ కోకాపేటలోని హరీశ్‌రావు నివాసంలో జరిగిన ఈ భేటీలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో బీఆర్‌ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని జరుప్లా శ్రీనునాయక్ తెలిపారు. పార్టీ బలోపేతానికి తమకు హరీశ్‌రావు అండగా నిలవాలని కోరారు. దీనిపై హరీశ్‌రావు స్పందిస్తూ గ్రామస్థాయిలో పార్టీ కోసం బలంగా పనిచేయాలని, కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనునాయక్ తెలిపారు. హరీశ్‌రావు భరోసా ఇవ్వడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# బీజేపీ కార్యకర్తలతో కలిసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్





**బొంరస్ పేట్, ఆగస్టు 30 (విజన్ ఆంధ్ర ):** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని కొడంగల్ నియోజకవర్గం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని 188వ బూత్ కార్యకర్తలతో కలిసి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్ గారు వీక్షించారు ఈ సందర్భంగా భండారి శాంతికుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి మన్ కీ బాత్ కార్యక్రమం దేశ ప్రజలకు నిరంతరం స్ఫూర్తినిస్తూ సమాజంలో జరుగుతున్న వినూత్న కార్యక్రమాలు విజయగాథలను దేశవ్యాప్తంగా పరిచయం చేస్తోందన్నారు దేశ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచేలా స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఓకల్ ఫర్ లోకల్ స్ఫూర్తితో ఆత్మనిర్భర్ భారత్' నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు,బూత్ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేయాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని భండారి శాంతికుమార్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీజేపీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు మదన్ బాబయ్య నాయుడు, మండల అధ్యక్షుడు ఉప్పరి జగదీశ్ సతీష్ మణికంత శ్రీకాంత్ బలరాం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పరిగి అభివృద్ధికి కొత్త దిశ

**- నస్కల్ బ్రిడ్జి పనులు వేగవంతం**
**- నియోజకవర్గంలో రహదారుల విస్తరణకు ప్రత్యేక దృష్టి**
**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి**

**పరిగి, ఆగస్టు 30 (విజన్ ఆంధ్ర):** పరిగి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పరిగి--వికారాబాద్ ప్రధాన రహదారిపై నూతనంగా నిర్మిస్తున్న నస్కల్ బ్రిడ్జి పనులను అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాను గతంలో ఎమ్మెల్యే కాకముందు నస్కల్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపడతామని ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జికి పక్కనే మరో బ్రిడ్జిని నిర్మిస్తున్నామని, పరిగి--వికారాబాద్ రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. పరిగి--షాద్‌నగర్ నాలుగు లైన్ల రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రాఘవపూర్ నుంచి నంచర్ల వరకు డబుల్ లైన్ రహదారిని నిర్మించామని, దానిని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారని పేర్కొన్నారు.రేడియల్ రోడ్డు భూసేకరణ పూర్తయిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. గడిసింగాపూర్--రంగారెడ్డిపల్లి, లాల్‌పహాడ్--చిట్టంపల్లి మార్గాల్లో డబుల్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. అప్పా జంక్షన్--మన్నెగూడ నాలుగు లైన్ల రహదారి పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. వికారాబాద్--పరిగి--నస్కల్ రైల్వే స్టేషన్ మీదుగా కొడంగల్ వరకు రైల్వే లైన్ నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. పరిగి పట్టణంలోని తుంకలగడ్డలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్‌ను అధునాతన వసతులతో నిర్మిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. రహదారులు, రైల్వే, విద్య, మౌలిక వసతులు తదితర అన్ని రంగాల్లో పరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



# ప్రధాని మోడీ పాలనలోనే దేశం సుభిక్షం

- అవినీతి లేకుండా అన్నివర్గాల సంక్షేమం అభివృద్ధి
- తెలంగాణలో కమీషన్లు, పర్సంటేజీల దోపిడి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీ జెండా ఎగరాలి
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి
- అట్టహాసంగా బిజెపి జిల్లా అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం
- బిజెపి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన యు రమేష్ కుమార్



**తాండూరు, ఆగస్టు 30 (విజన్ ఆంధ్ర):** దేశంలో బీజేపీ, ప్రధాన నరేంద్ర మోడి పాలనలోనే దేశం సుభిక్షంగా ఉన్నదని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.ఆదివారం తాండూరు పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో వికారాబాద్ జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులుగా యు.రమేష్ కుమార్ పదవి ప్రమాణ స్వీకారోత్సం కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే 18 కోట్ల సభ్యత్వం కలిగిన అతిపెద్ద పార్టీ బీజేపీనే అని అన్నారు. 12 ఏండ్లుగా బీజేపీ, ప్రధాని నరేంద్ర మోడి, అమిషాల ఆధ్వర్యంలో ఎలాంటి దుర్వినియోగం, అవినీతి లేని పాలన అందిస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో దేశ ప్రజలకు విశేష సేవలను అందించిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ బియ్యం, సంక్షేమ పథకాలు, రైతులకు ఆర్థిక సాయం పథకాలను అమలు చేస్తుందని అన్నారు.ఇదంతా ఓర్వలేక రాహుల్ గాంధీ మోడి రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసినందుకు రాజీనామా చేయాలా, దేశంలో ఉగ్రవాదం, మతకలహాలు లేకుండా చేసినందుకు రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో బీసీలను ప్రధాన మంత్రి, రాష్ట్రాలను ముఖ్యమంత్రులుగా చేసిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే లక్షల కుంబకోణాలు చేసిందని ఆరోపించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని కమీషన్లు, పర్సంటేజీల పాలనగా మార్చిందని విమర్శించారు. రియల్ ఏస్టేట్ చేయాలన్నా, ప్లాట్లు కొనాలన్నా, భవనం కట్టాలన్నా.. కమీషన్లు, పర్సంటేజీలను వసూలు చేస్తున్నారని ఆరోపించారు.మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, ఇదేవిధంగా చేస్తున్నారని అన్నారు. గతంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, చేయాలన్నా, అవినీతి లేని పాలన జరగాలన్నా తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగరాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అదేవిధంగా వికారాబాద్ జిల్లాలో జిల్లా అధ్యక్షులు యు.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో అందరు ఐక్యమత్యం, సమిష్టిగా పనిచేసి మూడు నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచే విధంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గౌతమ్ రామ్, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండలాల నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పేద గిరిజనుడి ఇంటిపైనే అధికారుల ప్రతాపమా

- ఇల్లు కూల్చడంతో గుడిసెలో తలదాచుకుంటున్న బాధిత కుటుంబం
- నష్టపరిహారం చెల్లించి స్థలం కేటాయించి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్



**బొంరాస్‌పేట్, ఆగస్టు 30 (విజన్ ఆంధ్ర):** బొంరాస్‌పేట్ మండల పరిధి లోని ఊరేంకి తండాలో అధికారుల చేతిలో ఇల్లు కోల్పోయి ప్రస్తుతం గుడిసెలో జీవనం సాగిస్తున్న నిరుపేద ఎస్టీ కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్ గారు పరామర్శించారు కూల్చివేసిన ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భండారి శాంతికుమార్ మాట్లాడుతూ ఊరేంకి తండాలో దాదాపు 60 ఇళ్లు అటవీ ప్రాంతంలో ఉన్నాయని చెబుతున్నప్పటికీ కేవలం ఒక సామాన్య నిరుపేద ఎస్టీ కుటుంబం అప్పులు చేసి నిర్మించుకుంటున్న ఇంటిని కూల్చివేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు కూలి చేసుకుంటూ అప్పులు తెచ్చుకొని రూపాయి రూపాయి కూడబెట్టుకొని తన కుటుంబానికి ఓ పక్కా ఇల్లు ఉండాలని కలలు కన్న ఒక పేద గిరిజన బిడ్డ ఆశలను అధికారులు కూల్చేశారు ఇల్లు కూల్చడంతో ఆ కుటుంబం ఇప్పుడు గుడిసెలో తలదాచుకుంటోంది చిన్న పిల్లలు కుటుంబ సభ్యులు ఎండకు వానకు ఇబ్బందులు పడుతూ గుడిసెలో బతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరం పేదవాడి మీదనే అధికారుల ప్రతాపమా ఇదేనా ప్రజా పాలన అని శాంతికుమార్ ప్రశ్నించారు. ఒకే ప్రాంతంలో అనేక ఇళ్లు ఉన్నప్పుడు ఒక్క పేద ఎస్టీ కుటుంబం ఇంటినే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు చట్టం ఉంటే అది అందరికీ సమానంగా వర్తించాలి తప్ప పేదలు గిరిజనుల విషయంలో మాత్రమే కఠినంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఒక పేదవాడికి ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు తన జీవితాంతం కష్టపడి సంపాదించిన సొమ్ము చేసిన అప్పులు తన కుటుంబ భవిష్యత్తుపై పెట్టుకున్న ఆశలు అందులో ఉంటాయి అలాంటి ఇంటిని కూల్చే ముందు ఆ కుటుంబ పరిస్థితి గురించి కనీస మానవతా దృక్పథంతో ఆలోచించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదాఅని ప్రశ్నించారు బాధిత కుటుంబాన్ని గుడిసెలోనే వదిలేయకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు కూల్చివేసిన ఇంటికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబానికి సరైన స్థలంలో ఇంటి ప్లాట్ కేటాయించి ప్రభుత్వమే పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు పక్కా ఇల్లు నిర్మించే వరకు ఆ కుటుంబానికి అవసరమైన తాత్కాలిక నివాస సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు ఆ పేద గిరిజన కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ వారి పక్షాన నిలబడుతుంది ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలి లేకపోతే బాధిత కుటుంబానికి అండగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తాం అని భండారి శాంతికుమార్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, బాబయ్య నాయుడు, మండల అధ్యక్షుడు ఉప్పరి జగదీశ్, సతీష్, శ్రీకాంత్, బలరాం తదితర నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి డాక్టర్ సంపత్ కుమార్ ఆర్థిక చేయుత



**తాండూరు ఆగస్టు 30 (విజన్ ఆంధ్ర)** బి వి జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ నిరుపేద విద్యార్థికి ఆర్థిక పరిస్థితో విద్యకు దూరం కావద్దని మంచి మనసుతో విద్యార్థికి ఆర్థిక చేయూతనందించి అండగా నిలిచారు.తాండూర్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి మల్గా మనోహర్, తండ్రి వెంకటప్ప ఎనకాపల్లి గ్రామం యాలాల మండలం ఉన్నత చదువులు చదవాలనే తపన ఉన్నా ఆర్థిక పరిస్థితులు అడ్డు రావడంతో ఉన్నత విద్య చదువుకు ఆటంకం కలిగింది.ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ స్పందించి విద్యార్థి మనోహర్ ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం అందించి ఉన్నత విద్య చదువుకు అండగా నిలిచారు. అండగా నిలిచిన మంచి మనసున్న డాక్టర్ సంపత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# నాపరాతి పరిశ్రమ సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి

## - తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**తాండూరు ఆగస్టు 30 (విజన్ ఆంధ్ర)** తాండూరులో నాపరాతి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు.తాండూర్ ప్రాంతానికి నాపరాతి పరిశ్రమలు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయని, ఈ ప్రాంతంలో మైనింగ్ పరిశ్రమ ఉండటంతో ఇతర రాష్ట్రాల నుంచి సైతం ఎంతో మంది ఉపాధి కోసం తాండూర్‌కు వచ్చి జీవనం సాగిస్తున్నారని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. నాపరాతి పరిశ్రమలపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, ఈ పరిశ్రమలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమలను భారీ పరిశ్రమలుగా రూపాంతరం చేసే విధంగా తీసుకొస్తున్న నూతన నిబంధనల వల్ల తాండూర్‌లోని నాపరాతి పరిశ్రమలు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నతరహా పరిశ్రమలు భారీ పరిశ్రమలుగా మారితే స్థానిక నాపరాతి వ్యాపారులు అదనపు ఆర్థిక భారాన్ని ఎదుర్కొని నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.అదేవిధంగా రాయల్టీ చార్జీలు పెరగడం వల్ల వ్యాపారులపై అదనపు భారం పడటమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంపైనా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. నాపరాతి పరిశ్రమలు దెబ్బతింటే వ్యాపారులు నష్టపోవడంతో పాటు వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, ఫలితంగా చాలామంది వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.తాండూర్ ప్రాంత ప్రజలు, నాపరాతి వ్యాపారులు, కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాపరాతి పరిశ్రమలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కోరారు. ఈ మేరకు నాపరాతి పరిశ్రమల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, పరిశ్రమలను పరిరక్షించాలని కోరుతూ కేంద్ర మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు.

# కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరభేరి

## - సెప్టెంబర్ 2 నుండి 10వ తేదీ వరకు కార్యక్రమాలపై తాండూరులో సమీక్ష సమావేశం
## - బీఆర్ఎస్ శ్రేణులకు పైలెట్ రోహిత్ రెడ్డి దిశానిర్దేశం




**తాండూరు ఆగస్టు 30 (విజన్ ఆంధ్ర)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాండూరులో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలపై పైలెట్ రోహిత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆదివారం సాయంత్రం తాండూరులోని పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో సెప్టెంబర్ 2 నుండి 10 వ తేదీ వరకు నియోజకవర్గంలో చేపట్టనున్న కార్యక్రమాలపై పార్టీ నాయకులతో సమీక్షించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, ఆరు గ్యారంటీల వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా చేపట్టనున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని పైలెట్ రోహిత్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గ కేంద్రంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో చేపట్టనున్న నిరసన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# దుద్యాల మండలం ఉప సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా మహేష్ యాదవ్ ఎన్నిక



**దుద్యాల, ఆగస్టు 30 (విజన్ ఆంధ్ర):** దుద్యాల మండలం ఉప సర్పంచ్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ ని రాష్ట్ర అధ్యక్షులు ఎస్ గోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శామప్ప, వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు నందిని నరేందర్ వికారాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామేశ్వర్ జిల్లా ఇన్చార్జ్ ప్రవీణ్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యక్షులు అంజి యాదవ్,తాండూర్ మండలం అధ్యక్షురాలు కవిత జగదీష్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ గారి ఆధ్వర్యంలో ఆదివారం దుద్యాల మండలం ఉప సర్పంచ్ సంఘం అధ్యక్షులుగా మహేష్ యాదవ్ హకీంపేట్ ను ఏకాగ్రంక ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా ఖాజమైనుద్దీన్ గౌరారం ఉపాధ్యక్షులు గా సంజీవ్ దుద్యాల్ అనురాధ పోలేపల్లి ప్రధాన కార్యదర్శిగా మహేష్ ముదిరాజ్ లగ చర్ల కార్యదర్శులుగా రమేష్ చౌహన్ దశరథ్ కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి సలహాదారులుగా హనుమాన్ నాయక్ తులసిరామ్ రాములు లను ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉప సర్పంచుల ఐక్యత కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది అలాగే ఉపసర్పంచ్ ల సంఘం నూతన అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ .మా మీద నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండల ఉపసర్పంచ్ ల పక్షాన మన హక్కుల డిమాండ్ల కోసం కలిసికట్టుగా పోరాడతానని చెప్పడం జరిగినది.

# వయసు కాదు.. పట్టుదలే ముఖ్యం.. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

## - యువతకు స్ఫూర్తిగా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మర్పల్లి , ఆగస్ట్ 30 విజన్ ఆంధ్ర :** ప్రజా జీవితంలో నిత్యం బిజీగా ఉంటూనే ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ప్రజా సేవలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం పలువురిని ఆకట్టుకుంటోంది. ఆదివారం ఉదయం స్పీకర్ ప్రసాద్ కుమార్ జిమ్ చేస్తున్న చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది .శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉత్సాహం కూడా ప్రజా జీవితంలో ఎంతో అవసరమని తన ఆచరణ ద్వారా స్పీకర్ ప్రసాద్ కుమార్ చాటిచెబుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, నిత్య వ్యాయామం ద్వారా శరీరాన్ని, మనసును ఉల్లాసంగా ఉంచుకోవాలని ఆయన జీవనశైలి యువతకు సందేశాన్ని అందిస్తోంది.ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని ఆచరణలో చూపిస్తూ, లక్ష్య సాధనకు ఆరోగ్యకరమైన శరీరం, దృఢమైన మనస్సు ఎంతో అవసరమని ఆయన నిరూపిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సేవలో ఎంతటి బాధ్యతలు ఉన్నప్పటికీ ఆరోగ్యానికి సమయం కేటాయించడం ద్వారా యువతకు క్రమశిక్షణ, పట్టుదల, ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ఆయన ముందుకు సాగుతున్నారు.యువత కూడా నేటి ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా నిత్య వ్యాయామం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పలువురు సూచిస్తున్నారు. వయసు ఒక సంఖ్య మాత్రమే.. ఆరోగ్యంపై శ్రద్ధ, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చనే స్ఫూర్తిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందిస్తున్నారని పేర్కొంటున్నారు.